క్లుప్తంగా

గౌరవ వేతనం విడుదల చేయాలి

నల్లగొండ టౌన్ : డైట్ కళాశాలలో పనిచేసే గెస్ట్ లెక్చరర్లకు 15 నెలలుగా గౌరవ వేతనం ఇవ్వడం లేదని, ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు ఇవ్వాలని డైట్ కళాశాల గెస్ట్ ఉపాధ్యాయులు అన్నారు. బుధవారం డైట్ కళాశాలలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు కృష్ణమూర్తి శ్రీనివాసరెడ్డి శౌరిరెడ్డి, నారాయణమ్మ వెంకన్న వెంకటాచారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలు

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.శ్రీలత పాల్గొని మాట్లాడుతూ పోషకాహారం తీసుకుంటే పిల్లల్లో ఎదుగుదల కనిపిస్తుందన్నారు. ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, మిల్లెట్స్, బాలామృతం ఆవశ్యకతపై వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎర్రమాద స్వరూప, రాణి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

కనగల్ : అర్హులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ జాబితాను పారదర్శకంగా తయారు చేయాలన్నారు. డీటీ తబిత, సీనియర్ అసిస్టెంట్ ఎర్రమావ విఘ్నేశ్వర్‌రెడ్డి, ఆర్ఐలు మర్రి యాదగిరి, ప్రసాద్, ఆపరేటర్లు గాలెంక నాగరాజు, రఘు బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

వైఆర్‌కే రెడ్డి మృతికి సంతాపం

నల్లగొండ టౌన్ : సీపీఎం సీనియర్ నాయకుడు యానాల రామకృష్ణారెడ్డి(వైఆర్‌కే రెడ్డి)(78) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతికి సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడిగా సీఐటీయూ జిల్లా కోశాధికారిగా, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఫ్ నాయకుడిగా వైఆర్‌కే రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు.

బదిలీలు చేపట్టాలి

రామగిరి(నల్లగొండ): డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరుతూ బుధవారం ఎన్జీ కళాశాల అధ్యాపకులు కళాశాల ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగుల వేణు, డాక్టర్ సీతారామ్ రాథోడ్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ శీలం యాదగిరి, వీవీ.సుబ్బారావు, వి.శ్రీధర శివరాణి, యాదగిరిరావు, పీడీ మల్లేష్, డాక్టర్ కృష్ణకౌండిన్య, డాక్టర్ లక్ష్మణ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, భాస్కర్, మధు, భరణి పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ప్రేరణ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆంటోనీ భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా రమేష్


మునుగోడు: కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల ప్రధాన కార్యదర్శిగా కల్వలపల్లి గ్రామానికి చెందిన బొల్లం రమేష్ నియమితులయ్యారు. బుధవారం రమేష్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి నియామక పత్రం అందజేశారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

నకిరేకల్: ఇద్దరు బైక్ దొంగలను నకిరేకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిరేకల్ శివారులోని బాబాసాహెబ్‌గూడెం శివారులో పోలీసులు బుధవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యాపేటకు చెందిన వల్లపు సాయికిరణ్, కేసారపు నరేష్ వైపు బైక్‌పై వెళ్తూ పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. బైక్‌లు చోరీ చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. గత నెల 15న నకిరేకల్‌లో షేక్ రఫీ బైక్ చోరీకి గురైంది. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ బైక్‌ను కూడా వారే చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు.

బైరు మల్లయ్యకు నివాళి

నల్లగొండ టౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఎం సీనియర్ నాయకుడు బైరు మల్లయ్య 3వ వర్ధంతిని బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీహెచ్ లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, గంజి మురళీధర్, పి.నర్సిరెడ్డి, సీతారాములు, కొండ వెంకన్న, సైదులు, తుమ్మల పద్మ, గోపాల్, రవీందర్, సత్యనారాయణ, వసంతకుమార్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నల్లగొండ,నకిరేకల్,మునుగోడు నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో యాదవ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు

- సాక్షి నెట్‌వర్క్



మునుగోడు : శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



కట్టంగూర్ : సాందీపని పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు



నల్లగొండ : ఓక్ ట్రీ పాఠశాలలో..



నల్లగొండలోని ఆర్టీసీ కాలనీ శ్రీకృష్ణస్వామి ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు



నల్లగొండ : ఉట్టి కొడుతున్న ఏకలవ్య స్కూల్ చిన్నారులు



నకిరేకల్ : గీతా మందిరంలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు



నల్లగొండ : కృష్ణాష్టమి వేడుకల్లో చైతన్య పాఠశాల విద్యార్థులు



చిట్యాల : కేటీఎస్ స్కూల్‌లో చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చండూరు : ఈ నెల 9వ తేదీన నల్లగొండ జిల్లా కోర్టులో నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఎస్ఐ సురేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజీ చేసుకునే ఇరువర్గాలు ఈ నెల 6 నుంచి 9 వరకు పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు కోర్ట్ కానిస్టేబుల్ రాజు 8712531294 లేదా కానిస్టేబుల్ సురేష్ 8712530951 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు



జర్నలిస్టులను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని బీట్ మార్కెట్‌లో గల రామకోటి ఆయలంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టు డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు కోటగిరి దైవాదీనం, కంది భజరంగ్ ప్రసాద్, తుమ్మనగోటి వెంకట్, మధు, కోటగిరి రామకృష్ణ, భూపతిరాజులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారు వెంకన్న, రేపాల భద్రాద్రిరాములు, వాసవీ క్లబ్ అష్టలక్ష్మి గోల్డ్ అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి భార్గవ్, కోశాధికారి సామ్రాట్, వాసవీ గ్రేటర్ అధ్యక్షుడు వనమా గోపికృష్ణ, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి సత్యనారాయణ, వాసవీ క్లబ్ వనిత గ్రేటర్ అధ్యక్షురాలు వనమా శోభారాణి, కార్యదర్శి లీలారాణి, కోశాధికారి హరిత తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

రామగిరి(నల్లగొండ): జిల్లాలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరుతూ టీయూడబ్ల్యూజేహెచ్ 143 నాయకులు జిల్లా అధ్యక్షుడు గండగోని జయశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు గాదె రమేష్, రవిశంకర్, దండంపల్లి రవికుమార్, అంజయ్య, శ్రీనివాస ఉబ్బని సైదులు, లక్ష్మీనారాయణ, ఆరిఫ్, వెంకట్, మధు, సురేష్, భాస్కర్, శివ, ఫొటోగ్రాఫర్లు భవాని ప్రసాద్, కారింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరు : చండూరు మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పాలవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిలర్లు, ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్డు వెడల్పు జరుగుతున్నందున చౌరస్తాలోని మద్యం దుకాణాన్ని మూడు నెలలపాటు మున్సిపాలిటీకి చెందిన మడిగల్లోకి మార్చాలని పాలకవర్గం తీర్మానం చేసింది. అలాగే చండూరును రెవెన్యూ డివిజన్‌గా మార్చినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్, కమిషనర్ మొయిజుద్దీన్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మ, కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరి రాధిక శ్రీనివాస్, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, కోఆప్షన్ సభ్యులు రావిరాల నగేష్ ,ముజ్జు వహీద్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థల పరిశీలన

చండూరు వాగు ఒడ్డున ఉన్న పద్మశాలీల శ్మశానవాటిక స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు, చేనేత పరిరక్షణ సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను, రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు.

ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి

నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గడియారం సెంటర్లో వివిధ కళాశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదుర్గ మాట్లాడుతూ విద్యార్థినుల వసతి గృహాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, వారికి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్, గణేష్, కళ్యాణి, స్వప్న, కావ్య, అంజలి, కవిత, సంధ్య, నీరజ వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేరస్తులను శిక్షించాలి

నల్లగొండ రూరల్ : స్థానిక మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు మనీషా, శివాని మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కళాశాలలో విద్యార్థినులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని కోరారు. సాంకేతికంగా అన్ని ఆధారాలు సేకరించాలని కోరారు. షీటీం పోలీస్‌లతో అన్ని కళాశాలల్లో సామాజిక మాధ్యమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ఐ, పీవైఎల్, టీఎస్‌యూ నాయకులు పోలె పవన్, ఎర్ర వినయ్, బీవీ చారి, సుహేల్, రేణుక, సునిత, స్పందన, భార్గవి, మల్లేశ్వరి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నాంపల్లి : నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు స్పందించకుంటే వారి ఇళ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గాలెంక గురుపాదం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వాసిపాక ముత్తిలింగం, గాదెపాక వేలాద్రి, కొరె సాయిరాం, మంగి మహేష్, వెంకటయ్య, బుషిపాక నర్సింహ, జగన్, మురళి, లవయ్య, తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అల్పాహారం పంపిణీ

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో బుధవారం రోగుల సహాయకులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 428వ రోజు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తీగల మోహన్‌రావు, యారాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా దశరథ, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, డాక్టర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

రామగిరి(నల్లగొండ): బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరిగిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండలంలోని కాశివారిగూడెం, గంగన్నపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆవాసాలుగా ఉన్న గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారని అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, కందుల లక్ష్మయ్య, సర్పంచ్‌లు ఎస్‌కె. హుస్సేన్‌బీ, రంజాన్, మర్రి యాదగిరి, రొట్టెల రమేష్, ఎస్‌కె.మోయిజ్, వంటిపాక సుశీల పరశరాములు, మర్రి శ్రీను, పాల్గొన్నారు.

కేసీఆర్ సహకారంతో అభివృద్ధి

నల్లగొండ రూరల్ : నల్లగొండలో గతంలో ఎన్నడు లేని అభివృద్ధి సీఎం కేసీఆర్ సహకారంతో జరిగిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ఆస్ట్రేలియా యూత్ అధ్యక్షుడు చెలుపాటి వినయ్ సన్నిగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఆత్మీయ సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పల్లె రంజిత్, జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

బీసీలకు రుణాలు నిరంతర ప్రక్రియ



చండూరులో బీసీ రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : బీసీ రుణాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రానివారు నిరాశపడవద్దని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి చేతి వృత్తిదారుల రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కళ్లల్లో ఆనందం చూడడం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ చేతి వృత్తిదారులకు రుణాలు అందజేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకే చండూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారని, సహకరించిన మంత్రి జగదీష్ రెడ్డి, మంత్రి కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఉప ఎన్నిక తర్వాత నియోజకవర్గానికి సుమారు రూ.500 కోట్ల నిధులు తీసుకువచ్చానని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఇడికూడ నుంచి గట్లమల్లేపల్లి వరకు రూ.56 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. రూ.122 కోట్లతో నియోజకవర్గంలో పంచాయతీరాజ్ రోడ్లను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు మెండు మోహన్ రెడ్డి, ఏడుదొడ్ల శ్వేతారవీందర్ రెడ్డి, కర్నాటి స్వామి, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, కౌన్సిలర్ కోడి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు బొమ్మరబోయిన వెంకన్న, ఉజ్జిని అనిల్‌రావు, భూతరాజు దశరథ, ఎత్తపు మధుసూదన్‌రావు, పెండ్యాల గీత, వివిధ మండలాల ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

వినాయక చవితికి ఏర్పాట్లు పూర్తి చేయండి

నల్లగొండ టౌన్ : వినాయక చవితి వేడుకలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని పాతబస్తీలో ఏర్పాటు చేయనున్న ఒకటో విగ్రహం వద్ద ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో తగినంత నీరు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, గుంతలను పూడ్చాలని సూచించారు. వన్‌టౌన్ నుంచి ఈద్గా వరకు జరుగుతున్న రోడ్డు పనులను పండుగలోపు పూర్తి చేయాలన్నారు. రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు, ఐటీ టవర్ పక్కన నిర్మిస్తున్న రోడ్డు పనులను త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



నకిరేకల్ : ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



తిప్పర్తిలో మండల ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న జెడ్పీటీసీ

నకిరేకల్: సీఎం కేసీఆర్ పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఎంపికైన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయిలో ఎంపికైన 30 మంది, ఆరు మండలాల్లో మండల స్థాయిలో ఎంపికైన 90 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే మెమొంటో, ప్రశంసా పత్రం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీలు నరేందర్‌రెడ్డి, కొలను సునిత, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మీనగేష్, స్వర్ణలత, ఎంఈఓలు మేకల నాగయ్య, నర్సింహ, దుర్గారావు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు చింతకాయల పుల్లయ్య, కడారి అనితరెడ్డి, తాటిపాముల నర్సింహమూర్తి, కే.శ్రీనివాస్, యాకుబ్, మల్లయ్య, చామల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

రామగిరి(నల్లగొండ): ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన తిప్పర్తి మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తగరం అరుణశ్రీ, జిల్లా అవార్డు పొందిన వినోద, చక్రుతోపాటు 15 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, వీరాచారి, నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, రమణ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, గోవర్ధన్‌రెడ్డి, లింగమల్లు, చక్రధర్, వెంకయ్య, విశ్వాస్ పాల్గొన్నారు.



మునుగోడు : నాగమణిని సన్మానిస్తున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

కొంపల్లి పాఠశాలలో..

మునుగోడు : కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్నారు. బుధవారం ఆమెను కొంపల్లి పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ జాల వెంకన్న, హెచ్ఎం యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ జీడిమడ్ల యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మంత్రి జగదీష్‌రెడ్డికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇడెం కైలాసం బుధవారం సూర్యాపేట క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గట్టుప్పల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని, క్రికెట్ గ్రౌండ్ కోసం మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇప్పించాలని కోరారు. ఉప ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్లకు నిధులు కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు భీమగాని మహేష్ గౌడ్, మంగ వెంకటేష్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

నల్లగొండ క్రైం : పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో రాజమండ్రికి చెందిన అక్కిరెడ్డి జయప్రకాష్(33) రైలుకు ఎదురుగా వెళ్లడంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న జయప్రకాష్ రాజమండ్రికి వెళ్తున్నానని భార్య దుర్గకు చెప్పి మరో రైల్‌లో వలిగొండకు చేరుకుని అక్కడి నుంచి డెల్టా రైల్‌లో నల్లగొండకు చేరుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టెబుల్ రజిత తెలిపారు. రాజమండ్రి వెళ్లేందుకు ఆగుతున్న రైలుకు ఎదురుగా వెల్లడంతో ప్లాట్‌ఫాంకు రైల్‌కు మధ్యలో పడి మృతి చెందాడని వివరించారు. మతిస్థిమితం సక్రమంగా లేకపోవడంతో ఇటీవల వింతగా ప్రవర్తిస్తున్నాడని మృతుడి భార్య దుర్గ రైల్వే పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది.